08.03_Thur-Tharanam 1-8.qxd 3/7/2024 7:36 PM Page 1





www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

**శుక్రవారం మార్చి 08 ,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిరఋతౌః / మాఘమాసం కృష్ణపక్షంతిథి : త్రయోదశి రా 09.57 వరకు ఉపరి చతుర్దశివారం శుక్రవారం (భృగువాసరే)నక్షత్రం : శ్రవణం ఉ 10.41 వరకు ఉపరి ధనిష్టయోగం : శివ రా 12.46 వరకు ఉపరి సిద్ధకరణం : గరజి ఉ 11.41 వణజి రా 09.57 ఉపరి భద్రఅమృత కాలం : రా 10.43 - 12.08అభిజీత్ కాలం ప 11.54 - 12.42వర్జ్యం : మ 02.13 - 03.38దుర్ముహూర్తము : ఉ 08.43 - 09.31 మ 12.42 - 01.30రాహు కాలం ఉ 10.49 - 12.18గులిక కాలం ఉ 07.50 - 09.19 యమ గండం మ 03.17 - 04.47

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 08 సంచిక : 161 వైఎస్ఆర్/కడప శుక్రవారం 08 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 161 YSR/KADAPA Friday 08 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


## గవర్నర్ తమిళిసైకి షాక్.. ఎమ్మెల్సీల నియామకం కొట్టివేత

హైదరాబాద్: మార్చి 07 (తరణం బ్యూరో)తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. రాష్ట్ర గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది.ఈ సందర్భంగా కోదండరామ్, అలీఖాన్‌ల నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ.. సిఫార్సుల తిరస్కరణలో గవర్నర్ తమిళిసై తీరును హైకోర్టు తప్పు పట్టింది. వీరి ఎన్నికను పున:పరిశీలించాలని గవర్నర్‌ను కోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల జాబితాను మరోసారి కేబినెట్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇదే సమయంలో ఇద్దరు ఎమ్మెల్సీలను నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను కోర్టు కొట్టివేసింది. అలాగే, మంత్రి మండలి నిర్ణయాలకు గవర్నర్ కట్టుబడి ఉండాల్సిదేనని హైకోర్టు సూచించింది. ఇక, మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల




నియామకాలను చేపట్టాలని కోర్టు తెలిపింది. ఈ సందర్భంలో ఆర్టికల్ 171 ప్రకారం కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీల్లేదని హైకోర్టు దృష్టికి పిటిషనర్ తరుపు న్యాయవాదులు తీసుకెళ్లారు.

## ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. తొలిసారి కశ్మీర్‌లో ల్యాండ్ అయిన మోదీ



దిల్లీ: మార్చి 07 (తరణం బ్యూరో)జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత తొలిసారి ప్రధాని మోదీ కశ్మీర్‌కు వెళ్లారు.

భారత సైన్యానికి చెందిన 15 కార్ప్స్ కేంద్ర కార్యాలయంలో ల్యాండ్ అయ్యారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో "వికసిత్ భారత్... వికసిత్ జమ్మూకశ్మీర్" కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈక్రమంలో భారీగా కార్యకర్తలు, అభిమానులు అక్కడికి చేరుకొని మోదీ, మోదీ అని నినాదాలు చేశారు.మోదీ పర్యటనను పురస్కరించుకుని కశ్మీర్ లోయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు.. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఫిబ్రవరి 20న ప్రధాని జమ్మూలో పర్యటించిన సంగతి తెలిసిందే. రూ.32వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019 ఆగస్టులో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. అప్పటినుంచి ప్రధాని మోదీ మూడుసార్లు జమ్మూలో పర్యటించగా.. కశ్మీర్ లోయకు వెళ్లడం మాత్రం ఇదే తొలిసారి. మరికొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని పర్యటన కీలకంగా మారింది.

## బాబు, పవన్ పేరు చెబితే గుర్తుకొచ్చేవి ఇవే.

**.: సీఎం జగన్**

అనకాపల్లి జిల్లా: మార్చి 07 (తరణం బ్యూరో)చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుంది.దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చిన మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు."2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్ధాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్‌కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు. రాబోయే రోజుల్లో మరిన్ని అబద్ధాలు చెబుతారు" అంటూ సీఎం ధ్వజమెత్తారు.అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ.. "మహిళా దినోత్సవం ముందురోజు అక్క చెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉంది. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ముందుడుగు వేశాం. అక్కచెల్లెమ్మల సాధికారితకు దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా చేయూత అందించాం. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరింది. 14 రోజుల పాటు చేయూత నిధుల కార్యక్రమం కొనసాగుతోంది" అని సీఎం జగన్ చెప్పారు.గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఏరోజు ఆలోచించలేదు. అక్క చెల్లెమ్మలకు చేయూతనిచ్చి చేయి పట్టుకుని నడపిస్తున్నాం. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ఆర్థిక సాయం అందించాం. అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా




కల్పించినందుకు గర్వపడుతున్నా. 1,68,018 మంది అక్క చెల్లెమ్మలు కిరణా దుకాణాలు నడుపుతున్నారు. 3,80,466 మంది అక్కచెల్లెమ్మలు ఆవులు, గేదెలు కొన్నారు. 1,34,514 మంది గొర్రెలు, మేకలు పెంపకం చేస్తున్నారు. ఇప్పుడు 26,98,931 మందికి రూ.5,060 కోట్లు జమ చేస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు.వైఎస్సార్ చేయూత పథకంతో అందించిన మొత్తం రూ.19,189.60 కోట్లు. మనది మహిళా పక్షపాతి ప్రభుత్వం. అమ్మ ఒడి పథకంతో 53 లక్షల మంది తల్లులకు అండగా నిలిచిన ప్రభుత్వం మనది. పిల్లల చదువుల కోసం ఈ స్థాయిలో అండగా నిలిచిన ప్రభుత్వం మరెక్కడా లేదు. గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మలకు ఇలాంటి మేలు చేసిన చరిత్రే లేదు. గతంలో ఎన్నడూ జరగని విధంగా అక్కచెల్లెమ్మలకు మేలు చేశాం. అక్కచెల్లెమ్మల పిల్లలు పెద్ద చదువులు చదివితేనే వారి తలరాతలు మారతాయి.పిల్లల చదువులు కోసం తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదు. గత ప్రభుత్వం అక్కచెల్లెమ్మలను మోసం చేసింది" అని సీఎం మండిపడ్డారు.గత ప్రభుత్వంలో ఇలాంటి పథకాలు ఉన్నాయా? ఆలోచన చేయమని కోరుతున్నా. వైఎస్సార్ చేయూత లాంటి పథకాలు గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు?ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. అక్క చెల్లెమ్మల పేరిట 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో గొప్పగా అడుగులు వేశాం. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చేశాం. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75 వేలు ఇస్తున్నాం. వైఎస్సార్ చేయూతతో ప్రతి మహిళకు ఆర్థిక స్వాలంబన చేకూరింది" అని సీఎం చెప్పారు.

## రెండు నెలలు ఓపిక పట్టండి.. దొంగ కేసులు ఎత్తివేస్తాం:

**నారా లోకేశ్**



హిందూపురం: మార్చి 07 (తరణం బ్యూరో)వైకాపా పాలనలో రాష్ట్రంలో 300 మంది బీసీలను హత్య చేశారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు.హిందూపురంలో నిర్వహించిన 'తెదేపా శంఖారావం' సభలో ఆయన మాట్లాడారు. 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. రెండు నెలలు ఓపిక పట్టాలని.. ఆ దొంగ కేసులు ఎత్తివేస్తామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ వర్గాలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. బీసీలకు స్వయం ఉపాధి కోసం ఐదేళ్లలో రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు కేటాయిస్తామన్నారు. తెదేపా తీసుకొచ్చిన 100 సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దు చేశారని లోకేశ్ విమర్శించారు.

## ఎక్కడైనా... ఎప్పుడైనా... బైడెన్‌కు ట్రంప్ సవాల్



వాషింగ్టన్: మార్చి 07 (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్ష పీఠం కోసం మరోసారి డొనాల్డ్ ట్రంప్ , జో బైడెన్ పోటీ పడడం దాదాపు ఖాయమైంది. ఈ నేపథ్యంలో తనతో చర్చకు రావాలని బైడెన్‌కు ట్రంప్ సవాల్ విసిరారు.దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి అంశంపై తమ అభిప్రాయాలను ప్రజల ముందుంచడం అవసరమని వ్యాఖ్యానించారు."అమెరికా ప్రయోజనాలు, దేశ ప్రజల శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని కీలక అంశాలపై నేను, జో బైడెన్ చర్చించడం చాలా అవసరం" అని ట్రంప్ తన ట్రుత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. తాను ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని బైడెన్‌కు సవాల్ విసిరారు. అయితే, ప్రైమరీ ఎన్నికల సమయంలో పార్టీలో తనతో పోటీ పడిన వారితో జరిగిన చర్చల్లో మాత్రం ట్రంప్ పాల్గొనలేదు. మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెర్రిటరీలో 'సూపర్ ట్యూస్‌డే' పేరిట జరిగిన ప్రైమరీ/కాకసస్‌లలో రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ట్రంప్ ఘనవిజయం సాధించారు. ఒక్క వెర్మాంట్‌లో తప్ప మిగిలిన రాష్ట్రాల్లో గెలుపొందారు.వెర్మాంట్‌ను భారత సంతతి అమెరికన్ నిక్కీ హేలీ కైవసం చేసుకున్నారు. మిగతా ప్రైమరీల్లోనూ ఆమె మాజీ అధ్యక్షుడికి గట్టి పోటీ ఇవ్వడం గమనార్హం. అయితే తాజా ఓటములతో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష నామినేషన్ రేసు నుంచి వైదొలగుతున్నట్లు హేలీ ప్రకటించారు. తన ప్రచారాన్ని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో రిపబ్లికన్ అధ్యక్ష రేసులో ట్రంప్ ఒక్కరే మిగిలారు. మరోవైపు డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష నామినేషన్ రేసులో ఉన్న 81 ఏళ్ల బైడెన్.. సమోవా టెర్రిటరీలో తప్ప 15 రాష్ట్రాల్లోనూ విజయం సాధించారు. సమోవాలో జేసన్ పామర్ చేతిలో ఓడారు. ఇప్పటి వరకైతే అధికారికంగా వీరివురి మధ్యే పోటీ అని తేలకపోయినప్పటికీ.. అది లాంఛనమేనని స్పష్టమవుతోంది.

## హోదా'పై మాట్లాడుతూ షర్మిల భావోద్వేగం



అమరావతి: మార్చి 07 (తరణం బ్యూరో)వ్యక్తిగత కారణాల వల్ల తాను ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టలేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అలా అనుకుంటే 2019లోనే ఇక్కడ అడుగు పెట్టేదాన్ని అని వ్యాఖ్యానించారు. మంగళగిరిలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోరాడకపోతే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎప్పటికీ రాదన్నారు. ఈ క్రమంలో ఆమె భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు."రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటిది. ఈ విషయంలో తల్లి లాంటి ఏపీని జగన్ వెన్నుపోటు పొడిచారు. ప్రతిపక్ష నేతగా నిరాహార దీక్షలు చేశారు. మూకుమ్మడి రాజీనామాలు చేద్దామన్నారు. సీఎం అయ్యాక ఆ పార్టీ నుంచి ఒక్కరైనా రాజీనామా చేశారా? ఒక్కటైనా నిజమైన పోరాటం చేశారా? హోదా మన బిడ్డల హక్కు.. దీన్ని ఎంతమంది పట్టించుకున్నారు? అది వచ్చి ఉంటే రాజధాని, పోలవరం మనం కట్టుకోలేమా? మన రాష్ట్రం ఎందుకు తక్కువగా ఉండాలి. ప్రత్యేక హోదా ఇస్తానన్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ. ఆయన మాటతోనే నేను ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టా" అని షర్మిల అన్నారు.

## కేజ్రీవాల్‌కు షాక్.. ఈడీ విచారణ కోసం కోర్టు సీరియస్

ఢిల్లీ: మార్చి 07 (తరణం బ్యూరో)ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మరో షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన కేసు విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా కోర్టును ఆశ్రయించింది.దీంతో, ఈ కేసు విచారణ కోసం మార్చి 16వ తేదీన ఈడీ ఎదుట హాజరు కావాలని రౌజ్ ఎవెన్యూ కోర్టు ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్‌పై విచారణ విషయంలో ఈడీ.. ఢిల్లీ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో విచారణకు రావాలంటూ తాము పదేపదే సమన్లు పంపినా వాటిని తిరస్కరిస్తున్న కేజ్రీవాల్‌పై చర్య తీసుకోవాలని ఈడీ.. ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పలుమార్లు సమన్లు జారీచేసినా ఆయన హాజరుకావడం లేదని పిటిషన్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఇప్పటికే ఎనిమిది సార్లు సమన్లు పంపినా వాటిని లెక్కచేయలేదని ఆరోపిస్తూ ఐపీసీ 174 సెక్షన్ కింద తాజాగా పిటిషన్ దాఖలు చేసింది.



# టిడిపి లో నిబద్ధత కలిగిన నేత ఆర్‌జే వెంకటేష్.

## శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు.



మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిడిపి గెలుపే లక్ష్యం గా పార్టీ బలోపేతానికి నిజాయితీగా సేవలు అందిస్తున్న నాయకుడు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్‌జే వెంకటేష్. గురువారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు అర్జె వెంకటేష్ జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌జే వెంకటేష్ అభిమానులు, టిడిపి నాయకులు, శ్రేయో భిలాషులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముకులు పూలమాలలు వేసి దుశ్శాలువులతో సన్మానించి, పుష్ప గుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను ఆర్‌జే వెంకటేష్ చేతుల మీదుగా కట్ చేయించి అందరికి పంచిపెట్టారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ అర్జె వెంకటేష్ తెలుగుదేశం పార్టీ కి నిస్వార్థం గా సేవలు అందిస్తూ, పార్టీ విజయం కోసం చేస్తున్న సేవలు ఎన లేనివని కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి ఆకాంక్షించారు. కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులతో నిండునూరేళ్ళ ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అర్జె వెంకటేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై అందరి అభిమానం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, నవీన్ చౌదరి, దొరస్వామి నాయుడు, అన్వర్బాషా, గండికోట లోకేష్, మనిగే భాస్కర్ నాయుడు, గుత్తి కొండ త్యాగ రాజు, విద్యాసాగర్, ముంబాయి దుర్గా, ఒంటి కొండ వెంకటేష్, విజయమ్మ, పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షిత్రేతేశ్వర స్వామి సన్నిధిలో ఉభయ దారుడు పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట. మార్చి. 7 (తరణం ప్రతినిధి)రాజంపేటలో మండల పరిధిలోని హత్యరాల లో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ ఉభయదారుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మేళ తాళాలతో ఆలయ సిబ్బంది స్వాగతం కలిపారు. ఆలయ అర్చకులు పద్మనాభ శాస్త్రి స్వామివారికి అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ హత్యరాలలో స్వయంభుగా వెలసిన త్రే తేశ్వర స్వామి ఆనాడు పరుశురాముడే తన తల్లిని తండ్రి మాట జవదాటకూడదనే ఆజ్ఞతో తల్లిని చంపిన తర్వాత దేశంలోని అనేక ప్రాంతాలు తిరిగిన హత్యాపాతకం పోలేదనీ చివరగా మన హత్యరాలలోని బహుద నదిలో స్నానం చేస్తే వారికి హత్యా పాపం విముక్తి కలిగిందన్నారు .వారే ఇక్కడ స్వయంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గుడిలో శ్రీకాళసర్ప భైరవుడు ఆలయం ఈ పుట్టపైనే గదాదర స్వామి ఆలయం విష్ణు శివుడు తో కలిసి ఉన్న గొప్ప ప్రదేశంఅని, ఇది దక్షిణ కాశీగా దక్షిణ గయాగ రెండు గొప్ప క్షేత్రాలుగా ఈ ప్రాంతం పిలవబడుతున్నదనీ, ఇటువంటి ప్రదేశంలో స్నానమాచరించి స్వామివారిని కోరికలు కోరితే వారి సమస్యలు తీరతాయని కొన్ని వేల సంవత్సరాల గా నమ్మకం ఉందన్నారు .ఈ ప్రాంతం అభివృద్ధిపై గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారనీ ఇది ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయంఅని, ఈ



ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటే దీనితో పాటు మనకు అన్నమయ్య కోదండ రామాలయం ఈ మూటిని కలిపి టెంపుల్ కారిడారుగా చేసుకుంటే రాజంపేటకు ప్రాంత అభివృద్ధికి నిరుద్యోగులు కొంత భాగం ఉపాధికి ఎంత దోహదపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు గునవర్మ , పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ,పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ ప్రముఖ చిత్రకారుడు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తున్నాం

## అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి..

### జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన

నెల్లూరు మార్చి 7 (తరణం బ్యూరో )ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యల వలన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతుందని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఫామ్స్ అన్ని జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన ఓటరు జాబితాలోని అభ్యంతరాలను వెంటనే పరిష్కరించి వారికి తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 19,20,682 మంది ఓటర్లుగా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల పరిధిలోని 2317 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో బి ఎల్ వోలు, సూపర్వైజర్ లను నియమించినట్లు చెప్పారు. 211 ఫామ్ 6లు, 596 ఫామ్-7లు, 172 ఫామ్ 8 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్



లెవెల్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కావలి నియోజకవర్గం లో పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, కందుకూరు నియోజకవర్గం లో ఒక లోకేషన్ మార్పుకు సంబంధించిన వివరాలను పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాపై పత్రికల్లో వచ్చిన పలు కథనాలపై సంబంధిత ఈఆర్వోల ద్వారా పరిష్కారానికి చేపట్టిన చర్యలపై నివేదిక చెప్పించుకుని ఎన్నికల కమిషన్ కు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైఎస్ఆర్సీపీకి చెందిన సి నారాయణ, టిడిపికి చెందిన రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, బీఎస్పీ నుంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ మంజునాథ స్వామి ఆలయం లో ఘనంగా శివరాత్రి వేడుకలు.

## ఆలయ చైర్మన్ ఎస్ డి వి ప్రసాద్.



మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి పట్టణం సిటియం రోడ్డు బర్మా వీధి మలుపులో వెలసిన శ్రీ మంజునాథ స్వామి ఆలయం లో శుక్రవారం ఘనంగా శివరాత్రి వేడుకలు జరుగుతాయని ఆలయ చైర్మన్ ఎస్ డి వి ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం అయన విలేకరుల లో మాట్లాడుతూ మహాశివ రాత్రి సందర్భంగా బ్రహ్మ సూత్రం కలిగిన మహా శివలింగానికి వేకువ జామునే రెండున్నర గంటలకు రుద్రాభిషేకం జరుగుతుందని వెల్లడించారు. అలాగే భక్తుల రాకను దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. కావున శివ భక్తులు, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపా కటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. అదే విదంగా రాత్రి ఆధ్యాత్మిక వాతావరణం లో భజన కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. 9 వ తేది ఆలయం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని కావున శివరాత్రి వేడుకల్లో స్వచ్ఛందంగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు చింతల పల్లి ప్రకాష్, మోహన మూర్తి, వెంకటేష్, సహాయకులు జె. నారాయణప్ప, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# నేను తప్పు చేయను...భయపడను

## నెల్లూరుని దోమలు లేని నగరంగా మారుస్తా...

### మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు మార్చి 7(తరణం బ్యూరో )వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తోన్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని...రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 10వ డివిజన్, తడికల బజార్ ,అరుంధతి పాలెం,స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా... నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలుకుతూ...అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా డివిజన్ లోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డివిజన్ లోని ప్రతీ ఇంటికెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సార్...మా డివిజన్లో దోమల బాధను భరించలేకున్నామని...ఆ సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఖచ్చితంగా నేను అధికారంలోకి రాగానే... ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరాన్ని తీర్చిదిద్దుతామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్కెళ్లినా...ప్రజలు దోమల సమస్యనే తెలియజేస్తున్నారని...వాటి సమస్యకి పరిష్కారం చూపించాలని కోరుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నెల్లూరు నగరం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం పైపు లైన్స్ వేయడం జరిగిందన్నారు. వాటికి ఇళ్ల నుంచి కలెక్షన్స్ ఇవ్వాలని...తెలుగుదేశం ప్రభుత్వం



అధికారంలోకి వస్తుందని...రాగానే ఫస్ట్ ఆ పనిని పూర్తి చేసి... దోమల సమస్యను ప్రజలకి విముక్తి కలిగిస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ డివిజన్లోని నిరుపేదలందరూ సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేను అధికారంలోకి రాగానే...వీరందరికి పర్మినెంట్గా ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల టిడ్కో ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో 5 లక్షల ఇళ్ల వరకు మా ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగిందని.. వాటిని కూడా ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మిగతా వాటిని కూడా పూర్తి చేయకుండా వదిలేయడం సరికాదన్నారు. ఖచ్చితంగా 54 డివిజన్లకు సంబంధించిన నిరుపేదలందరికి 43వేల గృహాలను ఇస్తామని భరోసా ఇచ్చారు. వైసీపీ అరాచక పాలన గురించి ప్రజలందరికి తెలిసిందేనని ఎద్దేవా చేశారు. ఈ మధ్యనే మా ఆర్గనైజేషన్ లో ట్రాన్స్ పోర్ట్ లో అవినీతి జరిగిందని...సోదాలు చేసి బీభత్సవం సృష్టించారన్నారు. ట్రాన్స్ పోర్ట్ లో ప్రాబ్లం అయితే... బస్సులు, సీ బుక్ లు...బిల్స్ చెక్ చేసుకోవాలన్నారు. కానీ...డాక్టర్లు, వ్యాపారాస్తులు, నా సన్నిహితులు, మా నేతల ఇళ్లల్లో వేకువజామున పెద్ద సంఖ్యలో పోలీసులు వెళ్లి దౌర్జన్యంగా సోదాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నారాయణ విద్యా సంస్థలకి 44 ఏళ్ల చరిత్ర ఉందని...ఇప్పటి వరకు ఎలాంటి రిమార్క్ లేదని... అలాంటి తాము డ్రగ్స్ అమ్ముతున్నారని అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. అధికారులందరూ చట్టాన్ని గౌరవించాలన్నారు. చట్ట ప్రకారమే మీ పని మీరు చేయాలని...మేము కూడా చట్టాన్ని గౌరవిస్తామని చెప్పారు. వాళ్ల ఏమైనా అమౌంట్ కట్టాల్సి ఉంటే నోటీసులు ఇవ్వండని... అంతే కానీ...ఇలా సోదాలు చేసి భయపెట్టడం కరెక్ట్ కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకి నేను జంకనని... నేను తప్పు చేయనని...నేను భయపడనని జగన్ ప్రభుత్వాన్ని నారాయణ హెచ్చరించారు. నాయకులు చెప్పినట్లు అధికారులు ఆడొద్దన్నారు. నెల్లూరులో అన్నీ స్థానాలు టీడీపీవేనని ధీమా వ్యక్తం చేశారు. చివరగా...రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిపై ఆయన సెటైర్లు వేశారు.

# గంగమ్మ దేవత ఆలయ చైర్మన్ గా మురికి నాటి రెడ్డయ్య నియామకం



లక్కిరెడ్డిపల్లి మార్చ్ 7 తరణం విలేఖరితన నియామకానికి సహకరించిన పెద్దలు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి , అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఉప మండల అధ్యక్షులు రామయ్య సమరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపిన నూతన గంగమ్మ ఆలయ చైర్మన్ మురికి నాటి రెడ్డయ్యసాయంత్రం 5.30 నిమిషాలకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య, ఉప మండల అధ్యక్షులు రామయ్య సమరసింహారెడ్డి , సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ ల అధ్యక్షతన గంగమ్మ ఆలయ సన్నిధిలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.

# ఘనంగా శ్రీ మంగళగౌరీ సమేత అమరలింగేశ్వర స్వామి వార్షికోత్సవం

సిద్దవటం మార్చి 7(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ మంగళగౌరీ సమేత అమరలింగేశ్వర స్వాముల వారిని ప్రతిష్టించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా విగ్రహాల దాతలు బండి శ్రీక్రిష్ణయ్య, బండి శ్రీహరి వారి కుటుంబ సభ్యులు మరియూ మంగళ గౌరీ విగ్రహ దాతలు శ్రీరాందాసు భావనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుండి పంచామృత అభిషేకాలు, మృత్యుంజయ హోమం, లలిత హోమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంద చేసారు ఈకార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మ్రొక్కులు తీర్చుకున్నారు.



# పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి...

### జిల్లా యంత్రాంగంతో మాక్ డ్రిల్ నిర్వహించిన ఆర్డీవో మాలోల
### జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి..





నెల్లూరు మార్చి 7(తరణం బ్యూరో )పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగాఉండాల ని ఇన్సిడెంట్స్ కమాండర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల అధికారులు సూచించారు. గురువారం ముత్తుకూరు మండలం ,కృష్ణపట్నం పోర్టు పరిధిలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ డిజాస్టర్ మేనేజ్మెంట్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ,జిల్లా యంత్రాంగంతో మాక్ డ్రిల్ నిర్వహించారు. పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సమీప పరిశ్రమల సిబ్బంది స్పందించి ప్రమాదాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సహకరించడానికి ఇతర పరిశ్రమలతో ఒప్పందము చేసుకోవాలన్నారు.అదాని సంస్థలతో పెట్రో గ్యాస్, హె.పి. సి.ఎల్ సంస్థలు ఒప్పందం చేసుకోవడంజరిగిందన్నారు.ఎలాంటి ప్రమాదాలను ఎదుర్కోవడానికి ఏపీ జెన్కో ఎస్సీ క్యాప్ సంస్థలు కూడా ఒప్పందం గుర్తుంచుకొని ముందుకు రావడం చాలా మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రాంగణంలో ఆయిల్ ట్యాంకర్లు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలనే అంశంపై సిబ్బందితో మాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వి. శ్రీనివాస్ రెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం వీరశేఖర్, చీఫ్ ఇన్సిడెంట్ కంట్రోలర్ ఎస్ విజయ్ కుమార్, అదాని సంస్థ మరియు హెచ్పీసీఎల్, జెన్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెముడుగుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### భార్యా,భర్త లపై బస్సు దూసుకు పోవడంతో ఇద్దరూ అక్కడిక్కడే మృతి...



నెల్లూరు మార్చి 7(తరణం బ్యూరో )వెంకటాచలం మండలం చెముడుగుంట వద్ద జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యా భర్త ఇద్దరూ మృతి చెందారు.ప్రత్యక్ష సాక్షులు కదనం ప్రకారం ముందు వెళ్తున్న బైక్ ను ఆటో ఢీకొనడంతో మృతులు పుష్ప,ప్రశాంత్ ఇద్దరూ రహదారిపై పడిపోయారని క్షణాల్లో వెనకాల వచ్చిన బస్సు వీరి పై నుండి దూసుకు పోవడం తో ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు, మృతులు వైయస్సార్ నగర్ కు చెందిన వారిగా గుర్తించారు,పుష్ప రావూస్ కాలేజీ లో ఎంబీఏ చదువుతూ పరీక్షలకు చెముడు గుంట లోని కృష్ణ చైతన్య కాలేజీ లో హాజరవ్వగా భర్త శ్రీకాంత్ పరీక్ష ముగిశాక ఇద్దరూ బైక్ పై ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది,ప్రమాదం లో పరీక్ష హాల్ టికెట్ తో పాటు పుస్తకాలు రోడ్డు మీద పడి పోవడం బస్సు వీరి పై నుండి పోవడం తో శరీరం ఛిద్రం కావడం తో ఆ ప్రాంతం హృదయ విదారకంగా తయారైంది .

# సొమ్ము సర్కారుది సోకు జగన్ రెడ్డి ది

### - బుద్ద జగదీష్



(అనకాపల్లి.మార్చి07,తరణం ప్రతినిధి)ప్రజాధనంతో వైసిపి ఎన్నికల శంఖారావం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయడం వారి విధి నిర్వహణకు,ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చేయడం తో పాటు రాజ్యాంగ విలువలు విస్మరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రభుత్వ అధికారుల తీరును ఎండగట్టారు.స్వతంత్రంగా పార్టీ తరఫున ఎన్నికల సభలు నిర్వహించుకోలేని జగన్మోహన్ రెడ్డి కేవలం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పేరుతో అధికార దుర్వినియోగం చేస్తూ వాలంటీర్లు సమావేశాలకు రాకపోతే మీ పథకాలు రద్దు అవుతాయని బెదిరింపులతో ఆటోలు ఎక్కిస్తున్నారని,దీనికి అధికారి డిఆర్డిఏ అధికారులు, వెలుగు,సీసీలు,ఏపీఎంలు, విఓఏలు,ఆర్పీలు ప్రతి సంఘము నుండి పదిమంది సభ్యులు హాజరుకావాలని వారి సంతకాలు కూడా తీసుకుంటామని జిల్లా వ్యాప్తంగా ఉన్న 35 వేల స్వయం సహాయక సంఘాల ద్వారా వాయిస్ మెసేజ్ లు పెట్టారని సభకు రాకపోతే ఇబ్బందులు పడవలసి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారని ఒక్కొక్క వాలంటీర్ కు మూడు ఆటో లో తీసుకురావాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారని నాగ జగదీష్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇదే తీరును అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని బహిరంగ సభలో పాల్గొనడం సభ మొదలైన వెంటనే వెళ్లి పోవడం ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ ప్రసంగాలు చేసి వచ్చిన మహిళలందరికీ అసహనం పుట్టే విధంగా ప్రసంగాలు చేయడం ప్రతిపక్షాలపై దుర్భాషలాడం,ఒక ముసలాయన,ఆ పెద్దమనిషి, ఈ బిడ్డ ఒంటరివాడు, అందరూ కలిసినన్ను దించడానికి సిద్ధమవుతున్నారని నంగనాచి మాటలు చెప్పి కొన్ని సందర్భాల్లో కన్నీటి పర్యంతం సభలో చూస్తూనే ఉన్నామని నాగ జగదీష్ అన్నారు,ప్రజలకు ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పడం మానేసి రాజకీయ పార్టీలపై అబద్దాలు చెప్పడం,అసంధర్భ ప్రసంగాలు చేయడం జగన్ రెడ్డి తీరు నచ్చక ప్రసంగం ప్రారంభమైన వెంటనే సభా స్థలము నుండి ఉపక్రమిస్తున్నారని ఇదే తంతు అన్నిచోట్ల జరుగుతుందని అధికారులు వాలంటీర్లు భయంతో సభలకు హాజరవుతున్నారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు.గత ఎన్నికల్లో అనకాపల్లి పట్నానికి పరిసర ప్రాంతాల్లో అనేక నంగనాచి మాటలు చెప్పి హామీలు ఇచ్చి గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని ఈరోజు సభలు నిర్వహించే హక్కు మీకు లేదని ఆ నైతికతను ఎప్పుడో కోల్పోయారని ఇక వైసీపీని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సాధారణ ప్రజలు మహిళలు అధికారులు వాలంటీర్లు భయం గుప్పెట్లో ఉండటంవల్లే సభలకు నిర్బంధంగా వస్తున్నారు తప్ప స్వచ్ఛందంగా సభలకు హాజరయ్యే పరిస్థితి వైసీపీకి లేదని ముఖ్యమంత్రి పదవి లేకుండా వైసీపీ అధ్యక్షుడుగా సభలు నిర్వహించుకోవాలని జగన్ రెడ్డికి నాగ జగదీష్ సవాల్ విసిరారు.

# సిఎం జగన్మోహన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి.

### రాష్ట్ర, యువత భవిష్యత్తు కోసం టిడిపి ని గెలిపించాలి.
### టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషా.



మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే మరియు టీడీపీ నాయకులు షాజహాన్ భాష డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ నందు టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ అప్పులు తప్ప అభివృద్ధి చేయని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ను మార్చిన ముఖ్య మంత్రి కి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల రాజధాని కేంద్రం రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టడం చాలా దుర్మార్గం అన్నారు. అంతే కాకుండా రాష్ట్రం లో ఒక్కొక్కరి నెత్తిన రూ. రెండు కోట్ల అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చేసారని విమర్శించారు. కావున సిఎం ను పదవి నుంచి భర్తరఫ్ చేసి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తీసుకురావాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా కి ఓటు తోనే గుణపాఠం చెప్పాలన్నారు.మదనపల్లి నియోజకవర్గం లో టిడిపి గెలిస్తే మదనపల్లి జిల్లా తో పాటు 100 అడుగులు, 60 అడుగులు రోడ్ల అభివృద్ధి తో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లై ఓవర్లు నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాదెళ్ల విద్యా సాగర్, బాలు స్వామి, నాగూర్ వలి, వైశ్యా బ్యాంకు రమణ, ముసలి కుంట నాగయ్య, భాస్కర్, ఇంతియాజ్, గౌతమ్ రెడ్డి, విజయమ్మ, నాదెళ్ల శివ, పూలకుంట్ల హరి,జీవి నాయుడు తో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల తోనే సమాజం అభివృద్ధి సాధ్యం.

### మదనపల్లి ఆర్టీఓ శివలింగయ్య.



మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) సమాజంలో మహిళలు అభివృద్ధి చెందినప్పుడు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని మదనపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్టీఓ కార్యాలయం నందు పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల సహకారంతో మహిళలకు ఎల్ఎల్ఆర్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ శివలింగయ్య మాట్లాడుతూ స్త్రీలను గౌరవించుకోవడం భారతదేశ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, ఇది దేశ ప్రగతికి శుభసూచికం అన్నారు. దేశంలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, దాడులు జరుగుతుండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు తమ వంతు సహకారంగా టూ వీలర్, ఫోర్ వీలర్ డ్రైవింగులో నైపుణ్యం కలిగిన వారికి ఎల్ఎల్ఆర్ అందజేశామని, త్వరలోనే లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ ఎంవిఐ శివలింగయ్య మహిళల పట్ల ఎంతో గౌరవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అర్హులైన మహిళలకు లైసెన్సులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబన, స్వయం సమృద్ధి, సాధికారత దిశగా అడుగులు వేయడం దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట. మార్చి.7 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీ ఆలయకమిటీ సభ్యులు ఆలయ పూజారి,గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ కామాక్షి సమేత శ్రీ నాగ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి తన వంతు తోడుగా ఉంటానని చెప్పడం జరిగిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి మండల ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ రాజు,కొండయ్య రాజు, నరసింహారాజు, సుబ్రహ్మణ్యం రాజు, బాల,చంగా, గ్రామ పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజల కంటే బలమైన శక్తి ఏదీ లేదు

### విస్మృత ప్రజానాయకుడు వంగల్లు కోదండరామిరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించిన...
### భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



నెల్లూరు మార్చి 7(తరణం బ్యూరో )ప్రజాస్వామ్యంలో ప్రజల కంటే బలమైన శక్తి ఏదీ లేదని.... కులం, మతం, ధనం కన్నా గుణం మిన్న అనే రీతిలో ప్రజలు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవటం ద్వారానే భవిష్యత్ దిశగా ప్రజల ఆకాంక్షలు సాకారమౌతాయని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. నెల్లూరుకు చెందిన విస్మరించజాలని ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వంగల్లు కోదండరామిరెడ్డి జీవిత విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన వెంకయ్యనాయుడు, పుస్తక రచాయిత రేవూరు అనంతపద్మనాభరావు చొరవ తీసుకుని పుస్తకాన్ని రూపొందించిన వంగల్లు కోదండరామిరెడ్డి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోదండ రామిరెడ్డి విగ్రహ ఏర్పాటు, కనుపురు కాలువకు వారి పేరు దిశగా చొరవ తీసుకునే ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పూర్వ శాసనసభ్యులు సి.వి.శేషారెడ్డి సహా,వంగల్లు కోదండరామిరెడ్డి కుటుంబసభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ప్రజా సంక్షేమమే పరమావధిగా వంగల్లు కోదండరామిరెడ్డి జీవితాన్ని సాగించారన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు, తమ గ్రామం ఉండే సర్వేపల్లి శాసనసభ నియోజక వర్గానికి ఆయన తొలి శాసనసభ్యులనే విషయాన్ని గుర్తు చేశారు. వారి వ్యక్తిత్వం, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి తదితర అంశాల విషయంలో వారి పట్ల అభిమానాన్ని పెంచుకున్నానన్న ఆయన, ఇలాంటి ప్రజానాయకుల జీవితాలను యువత అధ్యయనం చేయాలని సూచించారు. 20వ శతాబ్దం తొలినాళ్ళలో తెలుగు నేల నుంచి ఎందరో మహనీయులు గాంధీజీ బాటలో స్వరాజ్య ఉద్యమంలో ముందుకు సాగగా, వారిలో పొణకా కనకమ్మ, డా.బెజవాడ గోపాలరెడ్డి వంటి వారి తర్వాత ఆ స్థాయిలో స్వరాజ్య ఉద్యమంలో పాల్గొన యువ నాయకులు వంగల్లు కోదండరామిరెడ్డి ఆయన పేర్కొన్నారు. పంచాయతీ వ్యవస్థ నుంచి రాజకీయాల్లో ఆంధ్రప్రదేశ్ భూమితనఖా బ్యాంకు అధ్యక్ష స్థాయి వరకూ స్వయం కృషితో ఎదిగిన ఆయన, ఎంతో మంది యువతను రాజకీయాల వైపు ప్రోత్సహించారని పేర్కొన్నారు. దిగ్గజాల వంటి పార్కనుపూరు కాలువను సాధించటమే గాక, సోమశిల ప్రాజెక్టు విషయంలో అనేక పర్యాయాలు కేంద్ర మంత్రులను కలిగిన వారి కార్యదీక్ష, పట్టుదల, నిరంతరకృషి ఈతరం రాజకీయ నాయకులు ఆదర్శనీయమైనవని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో క్యారెక్టర్(గుణం), కెపాసిటీ(సామర్థ్యం), క్యాలిబర్(యోగ్యత), కాండక్ట్(నడత) ఆధారంగా తమ నేతలను ఎన్నుకోవాలని సూచించిన ఆయన, బూతులు మాట్లాడేవారికి పోలింగ్ బూతుల్లోనే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉచితాలు మంచిది కాదని హితవు పలికిన ఆయన, నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని సూచించారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం




(విశాఖపట్నం.మార్చి 07, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ వి. అపర్ణ ఐ.ఆర్.ఎస్ అసిస్టెంట్ అసిస్టెంట్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ విచ్చేసారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ .కుసుమకుమారి ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూశారు .కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళ అమ్మగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ ఈ భూమి మీదే జీవి మనుగడకే కారణం అవుతుందని అటువంటి మహిళకి అన్నింట సమానత్వం అవశ్యమని మహిళా శక్తిని అనేక విధాలుగా కొనియాడారు. ముఖ్యఅతిథి డాక్టర్ వి .అపర్ణ మాట్లాడుతూ మహిళా చైతన్యము,సాధికారిత ప్రస్తుత సమాజానికి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మారాలి అన్నారు,కార్యక్రమంలో విద్యార్థులు పోస్టర్ పెయింటింగ్స్ వేసి మహిళా సాధికారతను వికాసాన్ని ఆవశ్యకతను చాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ,ఎన్ .ఆర్. సి . కోఆర్డినేటర్ డాక్టర్ రూపవాణి , అధ్యాపకులు విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

# ఘనంగా విజయభారతి హైస్కూల్ 32వ వార్షికోత్సవ వేడుకలు.

**విద్యార్థులు లక్ష్యం తో లక్ష్యాన్ని చేరుకొనే దిశగా అడుగులు వేయాలి.**

**బీజేపీ జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి.**




మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ నందు గల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 32వ వార్షికోత్సవ వేడుకలు గురువారం పాఠశాల ఆవరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, బిజెపి మైనార్టీ నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ లు హాజరయ్యారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లపల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపు నిచ్చారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా విజయం వైపే అడుగులు వేయాలన్నారు. విద్యతోపాటు సామాజిక స్పృహ దేశభక్తిని పెంపొందించు కోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తమ పాఠశాల 32 ఏళ్ల ప్రయాణం దిగ్విజయంగా సాగి 33 వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు, అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.2023లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వ కారణన్నారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయి గుర్తింపు సాధించారన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా పనిచేస్తామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టు కున్నాయి. అలాగే కరాటే విన్యాసాలు ప్రతిభ కు అద్దం పట్టాయి. ఈ కార్యక్రమం లో నిశ్చిత, రెడ్డి రాణి, బేబీ, మస్తాన్, రమణ, దుర్గ, అనిత, కరాటే గ్రాండ్ మాస్టర్ ఏ ఆర్ సురేష్, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పావని జయంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ.

**పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.ఏ.రాజుస్వామి.**





మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )తన కుమార్తె పావని 18వ జయంతిని పురస్కరించుకొని, ఆమె జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.ఏ.రాజుస్వామి పేర్కొన్నారు. గురువారం అమ్మ చెరువు మిట్ట బండమీద కాలనీ వద్ద కుటుంబ సభ్యులైన గౌతమ్ స్వామి, కార్తీక్ స్వామి, జానకమ్మ, రేవతిలతో కలిసి స్వర్గీయ పావని జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పావని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.ఏ.రాజు స్వామి మాట్లాడుతూ తన కుమార్తె పావని పరమవదించి 18 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఆమె భౌతికంగా లేకపోయిన పావని జ్ఞాపకార్థం జయంతి, వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పావని చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. బండ కొట్టే వృత్తి తమ జీవనాధారమని, అందులో వచ్చే ఆదాయంలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామన్నారు. నిస్వార్థమైన సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని, పావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట నున్నామని స్పష్టం చేశారు.

# మండల స్థాయిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పైన విద్యార్థులకు సంసిద్ధత కార్యక్రమం

**- విద్యార్థులకు పేదరికం నుంచి పుట్టేదే లక్ష్యం మరియు తల్లిదండ్రుల కష్టాల నుంచి సమాజంలో ఎదుర్కొనే అవమానాల నుంచి పుట్టేదే లక్ష్యం**

**- విద్యార్థులు రెగ్యులర్ పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటనల గురించి మరియు తల్లిదండ్రుల గురించి చదవాలి విద్యార్థుల నేటి లక్ష్యమే రేపటి విజయానికి నాంది కావాలి**

**- జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి**

**- జిల్లా విద్యాశాఖ అధికారి మారెడ్డి అనురాధ**

**- ఆదోని పోలీస్ ఇన్స్పెక్టర్ లెక్కల విజయలక్ష్మీ**





బ్రహ్మంగారి మఠం, మార్చి 07 (తరణం విలేఖరి) : గురువారం వైయస్ఆర్ జిల్లాలోని బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరయ్యే ప్రభుత్వ మరియు ప్రైవేట్ మరియు అన్ ఎయిడెడ్ పాఠశాలల నుంచి సుమారు 550 మంది విద్యార్థులను బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని వేమా రెడ్డి సత్రం లో సమావేశపరిచి విద్యార్థులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కొరకై సంసిద్ధం చేయుటకై స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పుల్లయ్య, వెంకటేశ్వర్లు మరియు సెక్టరియల్ అధికారి దశరథరామి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మారెడ్డి అనురాధ, కర్నూలు జిల్లా ఆదోని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మీ హాజరయ్యి విద్యార్థులకు భవిష్యత్తులో కావలసిన స్ఫూర్తిదాయకమైన సమాచారాన్ని అందించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మీ స్వయంగా విద్యార్థులకు కావలసిన పరీక్ష సామాగ్రిని ఏర్పాటు చేసి అతిథుల సమక్షంలో పంపిణీ చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ సమాజంలో గొప్ప స్థానం చేరుకోవాలంటే మన మీద మనకు నమ్మకం, ఆత్మవిశ్వాసం మరియు ధైర్య సాహసాలు తప్పనిసరిగా

ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు నేటి లక్ష్యమే రేపటి విజయానికి నాంది అవుతుందని ఆ దిశగా ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం తోటి ప్రయత్నం చేస్తే సాధించాలని ఏదీ లేదన్నారు.అదేవిధంగా ప్రతి విద్యార్థికి లక్ష్యంతో పాటు ఏకాగ్రత మరియు కోపతాపాలను అదుపులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానం చేరాలంటే నేటి మార్కులే ప్రామాణికం కాదు అని సాధించాలనే తపన, కృషి, పట్టుదల ఉంటే ఎప్పటికప్పుడు మీ సామర్థ్యాలను మరియు చదువును, జ్ఞానాన్ని పెంచుకుంటూ పోవాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల పేదరికం మరియు కష్టాల నుంచి పుట్టేది లక్ష్యమని అదేవిధంగా సమాజంలో మనం ఎదుర్కొనే అవమానాలు, అవహేళ నుంచి పుట్టేదే లక్ష్యమని సమాజంలోని ప్రతి విషయాన్ని పాజిటివ్ దృక్పథంతో చూడాలని అదేవిధంగా విద్యార్థులు చదువు అయిపోయేంతవరకు మన ధ్యాస, మనసు, దృష్టి చదువుపైనే ఉంచాలని ఆయన విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మరెడ్డి అనురాధ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో గొప్ప స్థానం చేరుకొనుటకు సమయం విలువ చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం ఉండాలన్నారు. మరియు ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యం తోటి చదువుకున్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు వస్తాయి అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి తల్లిదండ్రులకు మరియు వారి గ్రామానికి వారు చదువుకున్న స్కూల్ కి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆదోని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మీ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేదరికం మరియు వారి కష్టాలను గుర్తించి ఉన్నత ఆశయంతోటి ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివినప్పుడే అనుకున్నా లక్ష్యం నెరవేరుతుందని లక్ష్యం కోరిక తపన కృషి ఉంటే సాధించాలని ఏదీ లేదని సాధించడానికి కావలసిన వ్యక్తిత్వాన్ని మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలని ప్రతి ఒక్కరిని తల్లి గాను చెల్లి గాను భావించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి విద్యార్థికి నేటి లక్ష్యమే రేపటి విజయానికి నాందిగా భావించాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు సోషల్ మీడియా మరియు సైబర్ క్రైమ్ ద్వారా కలిగే అనార్థాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించి ప్రతి విద్యార్థి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా భవిష్యత్తులో క్రమశిక్షణగా ఉన్నత లక్షణాలతోటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, మండల వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ తెలుగు లెక్చరర్ చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులకు బహుమతులు ప్రధానం



రాజంపేట. మార్చి .7 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న గ్రంథాలయ సౌకర్యాలను చక్కగా వినియోగించుకొని ప్రతిరోజూ టెక్నికల్ బుక్స్, జర్నల్స్, న్యూస్ పేపర్స్ చదువుతూ తమ తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచినందుకు 2023 సంవత్సరానికి గాను ఉపాధ్యాయులలో డాక్టర్ జె శ్రీరంగనాయకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈఈఈ విభాగంకు, విద్యార్థులలో చంద్రశేఖర్, బిటెక్ తృతీయ సంవత్సరం, ఈసిఈ విభాగం కు ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులుగాను, ఉత్తమ పాఠకులుగాను గుర్తించి వారికి 2024 సంవత్సరంలో బహుమతులు ప్రకటించడం జరిగింది. ఆ బహుమతులను అధ్యాపకుడు డాక్టర్ జె శ్రీరంగనాయకులకు, విద్యార్థి చంద్రశేఖర్ లకు కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులుగా ఎన్నికైన అధ్యాపకుడు డాక్టర్ జె శ్రీరంగనాయకులను, విద్యార్థి చంద్రశేఖర్ లను కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# స్త్రీ ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించాలి.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులు.**




కమలాపురం, మార్చి 7(తరణం విలేకరి)అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ మరియు పిజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మరియు మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "నారీ శక్తి ఫిట్నెస్"" అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సీనియర్ అడ్వకేట్ శ్రీ చంద్రవదన , సుజన్ కుమార్ దరియాప్రముఖ మెజీషియన్ రాష్ట్ర నాయకులు జనవిజ్ఞాన వేదిక కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా పల్లా కృష్ణ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ పాల్గొన్నారు.ముఖ్య అతిథులు అడ్వకేట్ శ్రీ చంద్రవదన మాట్లాడుతూ మొదట అంతర్జాతీయ దినోత్సవం శ్రామిక మహిళా దినోత్సవంగా పిలవబడింది..ప్రతి సంవత్సరం మార్చి 8తేదిన మహిళా దినోత్సవం జరుపుకుంటారు.అలాగే నేడు మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యములు అయ్యాయి అని అన్నారు. కారణం ఏదైనా తరతరాలుగా సమాజంలో పేరుకుపోయిన బావజాలం ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు ఉన్నాయి.. చాలామంది మహిళలు ఐఏఎస్ మరియు ఐపీఎస్ జాబ్ చేస్తూ ఉన్నారు. ఎంఎల్ఏలు ఎంపీ.లు ఉన్నారు ఇలాంటి ఎన్నో ఉన్నత శిఖరాలు మహిళలు సాధించాలని అప్పుడేనిజమైన సాధికారత అని అన్నారుమరో ముఖ్య అతిథి సుజన్ కుమార్ దరియా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినం అంటే కేవలం కేకులు, చాక్లెట్లు, బహుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, అయితే స్త్రీల పట్ల గౌరవం కలిగి మహిళా సాధికారతకు కృషి చేసినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. 1908 వ సంవత్సరంలో న్యూయార్క్ లో మహిళా కార్మికులు 15000 మంది రోడ్డు మీదకు వచ్చి రక్తం చిందించి తమ హక్కుల కోసం పోరాడారని ఆయన అన్నారు. పనిగంటలు తగ్గింపు కొరకు, సమాన పనికి సమాన వేతనం కొరకు, ఓటు హక్కు కొరకు వారు ఆనాడు పోరాడిన స్ఫూర్తి ఫలితమే నేటి అంతర్జాతీయ మహిళా దినం అని ఆయన అన్నారు. ఇంటి లోపల ఇంటి బయట మహిళలు ఈనాడు ఎంతగానో కష్టపడుతున్నారని అలాగే ఇంటిలో ఇంటి బయట కూడా వారు హింసింపబడుతున్నారని ఆయన అన్నారు. నేడు పసిపిల్లలు మొదలు ముసలి వాళ్ళ వరకు అత్యాచారాలకు బలవుతున్నారని అన్నారు. ఇటీవల వైజాగ్ లోని ఒక ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థినిపై ఆ పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక దాడి చేయటము సర్వ సమాజం సిగ్గుపడాల్సిన అంశమని ఆయన అన్నారు. సమాజం కేవలం స్త్రీల యొక్క బాధ్యతల్ని మాత్రమే గుర్తిస్తుందని వారి అవసరాలను కూడా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆడపిల్లలను చిన్నచూపు చూసే వాతావరణం పోవాలని ఆయన హితవు పలికారు. నేషనల్ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో స్టాటిస్టిక్స్ ప్రకారము గత ఏడాది నాలుగు లక్షల 45 వేల అత్యాచారాలు ఆడపిల్లలపై దాడి కేసులు నమోదు అయ్యాయని ఆయన అన్నారు. అంటే ప్రతి 50 నిమిషాలకు ఒకరిపై దాడి లేదా అత్యాచారం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగా మహిళలను మనుషులుగా తమ తోటి సహచరులుగా పురుషులు చూసే వాతావరణం రావాలని ఆయన అన్నారు. వారిని అర్థం చేసుకుని స్త్రీ పురుష సమానత్వం కోసం మనందరం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆయన పేర్కొన్నారుకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా పల్లా కృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ఉన్నారని అలాగే ఇప్పటికి కూడా కొన్నిచోట్ల ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతూ ఉందని తెలిపారు.ప్రతి మహిళ ధైర్యంగా వీటిని ఎదుర్కోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా పల్లా కృష్ణ, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్. అశోక్ కుమార్, సి .అయ్యవారప్ప మరియు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

08.03_Thur-Tharanam 1-8.qxd 3/7/2024 7:36 PM Page 5



# గురువారం నుండి భ్రమరాంబ మల్లికార్జునస్వామి, మహా శివరాత్రి మహెూత్సవాలు

### భారీగా ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ.
### .లక్షలాదిగా రానున్న భక్తులు

పఠాన్ చేరు, మార్చి 07 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ లో ప్రసిద్ధ దేవాలయం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం మహా శివరాత్రి మహెూత్సవాలకు ముస్తాబైంది. శ్రీభ్రమరాంబ మల్లి కార్జున స్వామి దేవాలయం ఆరవ శతాబ్దంలో వెలిసిందని అర్చకులు చెబుతున్నారు. పఠాన్ చేరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో బీరంగూడలో గల మార్చి 07వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించే శ్రీ భ్రమరాంబ మల్లి మ కార్జున స్వామి శివాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్ల తో ఆలయాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ కాంతులతో సుందరంగా తీర్చిదిద్దారు. శివరాత్రి సందర్భంగా శివా లయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వైద్య సౌకర్యాలు, చలువ పందిళ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు పండ్లను పంపిణీ చేయనున్నారు. మహా శివరాత్రి పండుగకు భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భారీ క్యూలైన్ల ఏర్పాటుతో పాటు బీరంగూడ కొండ పైకి వెళ్లే భక్తులకు మార్గం పనులు పూర్తి చేశారు. దేవాలయానికి వచ్చే వాహ నాలకు కావలసిన పార్కింగ్ స్థలం కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, పఠాన్ చేరు తదితర ప్రాంతాల నుంచి భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సుమారు రెండు నుండి నాలుగు లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. గుట్టపైన ఆలయ ప్రదక్షణ, గణపతి పూజ, నవగ్రహ దారణ పూర్వక అభిషేకం, మహా మండపం, ప్రత్యేక అభిషేకాలు, అగ్ని గుండాలు, అమ్మవారి సహస్ర కుంకుమార్చన, మహా శివరాత్రి లింగోద్భవ అభిషేకం, తెల్లవారు జామున రెండు గంటలకు మహాన్యాస పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, వసంతోత్సవం, బ్రహ్మ అలంకరణ, పల్లకి సేవ, పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, హెూమం, పవళింపు సేవ

ఉంటాయి. భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యాల కోసం సీసీ కెమెరాలతో పాటు పోలీసు అధికారులతో భారీ బందోబస్తు ఏర్పాటు



చేస్తున్నామని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్, దేవాదాయకార్యనిర్వహణ అధికారి శశిధర్ తెలిపారు.ార్యక్రమాలుజిమార్చి 7వ తేదీ గురువారం ఆలయ ప్రదక్షణ, గణపతి పూజ నవగ్రహ ధారణ, మహాన్యాస పూర్వక అభిషేకం, అమ్మవారికి సహస్ర కంకుమార్చన బిల్వర్చన, 8వ తేదీన శుక్రవారం మహా శివరాత్రి పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా మండపం నుంచి ప్రత్యేక అభిషేకాలు, నవగ్రహ హనుమాన్ పూజ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కంకుమార్చ, అగ్నిగుండాలు తొక్కడం రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలోశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంరుద్రాభిషేకం, శనివారం ఉదయం 8 గంటలకు రుద్రాభిషేకం, 10.45 నిమిషాలకు శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం, సాయంత్రం రథోత్సవం, ఊరేగింపు, 10వ తేదీన ఆదివారం వసంతోత్సవం, సాయంత్రం శివనామ స్తోత్రం పారాయణం, భస్మలంకరణ, బిల్వర్చన, పల్లకి సేవ,11వ తేదీన సోమవారం

ఉదయం 7 గంటలకు స్వామి వారికి పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, పూర్ణాహుతి, హెూమం, సాయంత్రం, పవళింపు సేవా కార్యక్ర మాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్మహా శివరాత్రి సందర్భంగా బీరంగుట్ట పైకి వచ్చే భక్తుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం, చలువ పందిళ్లు, వైద్య సౌకర్యాల ఏర్పాట్లు పూర్తి చేసాం. భక్తులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుంది. భద్రత దృశ్య ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాం. భక్తులు పెద్దఎత్తున హాజరై మహెూత్సవాలను విజయవంతం చేయాలి అని ఆలయకమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్



నిర్మల్ మార్చ్ 7(తరణం బ్యూరో)ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం లోని దీక్షా జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రం లోని సీసీ కెమెరాలను పరిశీలించి, కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జవాబు పత్రాల తరలింపు సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 5819 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5588 మంది హాజరయ్యారు, 231 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.అనంతరం నిర్మల్ ఎం.పి.డి.వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే వంట గ్యాస్ సబ్సిడీ కోసం వినియోగదారులు ఆన్లైన్ లో ఫోన్ నెంబర్, ఆధార్, గ్యాస్ కన్స్యూమర్ ఐడీ నీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులలో తప్పులు నమోదైతే వాటిలో వివరాలు సరిచేయాలని ఆయన అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ గోవింద్, ఎంపిడిఓ గజానంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు సాధికారత కల్పించారు..మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

### భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారు..మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
### దేశం వేగంగా తిరుగులేని శక్తి గా ఎదుగుతుంది..మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్
### మహిళలకు నాయకత్వం వహించే అవకాశం కల్పించాలి..రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చి 07 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ మసీదు బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్' సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, మహిళ మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డితో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను, విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళా మూర్తులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్ హౌస్‌లో నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు. అత్యంత ముఖ్యమైన, శక్తివంతమైన మంత్రిత్వ శాఖలను మహిళలు కలిగి ఉన్నారన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన మంత్రి వర్గంలో ఉన్నారన్నారు. ఆమె గతంలో రక్షణ మంత్రిగా కూడా పని చేశారన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ స్మృతి ఇరానీ నిర్వ హిస్తున్నారని చెప్పారు. పదకొండు మంది మహిళా మంత్రులు ఉన్నారని తెలిపారు. ఏ ప్రభుత్వం దగ్గర అయినా, ఏ ప్రధానమంత్రి దగ్గర అయినా ఇంత పెద్ద ఎత్తున మహిళా మంత్రుల బృందం లేదన్నారు, రాబోయే 25 ఏళ్లలో నాలుగు జనాభా ప్రవాహాలను అభివృద్ధి చేయాలని ప్రధాన మంత్రి తీర్మానం చేశారన్నారు. దీనిని కర్తవ్య కాలం అని పిలుస్తారన్నారు. జనాభాలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. ప్రపంచంలోని 65 శాతం యువ జనాభాతో భారతదేశాన్ని యువ దేశంగా మార్చారన్నారు, కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో ఆరు వేలు చొప్పున జమ చేశారన్నారు, మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు, మోడీ దార్శనికతలో మహిళలకు నాయకత్వం వహించే శక్తిని ఇవ్వడం అన్నారు. మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ఆయన ఆకాంక్షిస్తున్నారన్నారు.





ఈ సందర్భంగా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..2047 నాటికి భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారన్నారు. మహిళల ప్రమేయం, సాధికారత లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ..మోదీ వేగంగా దేశాభివృద్ధి చెందాలంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి అని నమ్మే వ్యక్తి అని అన్నారు, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు. ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రంగా ఉన్నప్పటికీ, టెక్స్టైల్ పార్క్ ఏర్పాటును ప్రకటించిన ఏడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటన్నారు. అనేక కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా దేశ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..మహిళలకు నాయకత్వం వహించే అవకాశం కల్పించాలన్నారు, అందరూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తారని వారికి మహిళలు అప్పుడే గుర్తుకు వస్తారని కానీ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడగకుండానే మహిళలకు సాధికారత కల్పించారని కొనియాడారు. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి సమతా, రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డిని పరామర్శించిన జాన్సన్ నాయక్



నిర్మల్ మార్చ్ 7(తరణం బ్యూరో)మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోదరులు హన్మంత్ రెడ్డి కొన్ని రోజుల క్రితం మృతి చెందారు కాగా గురువారం బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నిర్మల్ ఆయన నివాసంలో మాజీ మంత్రి , కుటుంబసభ్యులను పరామర్శించారు.జాన్సన్ వెంట ఖానాపూర్ చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు రాము నాయక్. సీనియర్ నాయకులు కల్వకుంట్ల నారాయణ. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలిల్. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు తదితరులు

ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



ఖానాపూర్ మార్చ్ 7(తరణం బ్యూరో) అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అల్లరి చేయాలంటూ ఖానాపూర్ టిఆర్ఎస్ నాయకులు డిప్యూటీ ఎమ్మార్వో మంజులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోగెలవడం కోసం అనేక ఇచ్చిన హామీల అన్నింటిని తూ.చా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 25 లక్షల 44 వేలమంది లబ్ధిదారులపైన కనీసం లక్ష రూపాయల చొప్పున భారాన్ని మోపేందుకు ఈ ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక ఇలా చేయడం భావ్యం కాదన్నారు రాష్ట్ర ప్రజల నుంచి ఈ ఎల్ఆర్ఎస్ వల్ల 20వేల కోట్ల రూపాయలకు పై భారం పడుతుంది అనిఆన్నరు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా గంగన్న. పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు. మాజీ జడ్పీటిసి రాము నాయక్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలిల్ శనిగారపు శ్రవణ్. కారింగుల సుమన్. సల్ల చంద్రహాస్. ఎనుగందుల నారాయణ. సంద రాకేష్. చింటు. రహిం.అర్షద్ ఖాన్. మజర్ ఖాన్. బాబర్. కలిమ్. దయాకర్. లాజర్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ ప్రధాన అనుచరుడు ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్

శేరిలింగంపల్లి, మార్చి 07 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్ ను మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదాపూర్ లో వేయి గజాల స్థలాన్ని ఆక్రమించి డబ్బులు డిమాండ్ చేసిన శ్రీనివాస యాదవ్, డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానంటూ ప్లాట్ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట గ్రామంలోని సర్వేనెంబర్లు 4పి, 5పి, 6పీ లలో ఉన్న ప్లాట్ నెంబర్ 61, 61ఏలలో ఐదు వందల గజాలు చొప్పున మొత్తం వేయి గజాలను బాధిత ప్లాట్ ఓనర్ 1994లో కొనుగోలు చేశాడు. అనంతర ల్యాండ్ ఓనర్ అమెరికాకు వెళ్లాడు. ఈ భూమిపై కన్నేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రధాన అనుచరుడు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్ మొత్తం వేయి గజాల స్థలాన్ని ఆక్రమించాడు. రాజు క్రికెట్ అకాడమీ పేరుతో ఫెన్సింగ్ వేసాడు. ఆ తర్వాత ప్లాట్లలో చెత్తను వేసి గుడిసెలు వేయించాడు. విషయం తెలుసుకున్న ప్లాట్ల యజమాని తన ప్లాట్లను ఖాళీ చేయాలని శ్రీనివాస్ యాదవ్ ను అడగ్గా, బెదిరింపులు దిగాడు, స్థలాన్ని ఖాళీ చేయాలంటే తనకు ఐదు కోట్లు ఇవ్వాలని, లేకపోతే చంపేస్తానని శ్రీనివాస్ యాదవ్ ల్యాండ్ ఓనర్ ను బెదిరించాడు. దీంతో ల్యాండ్ ఓనర్ మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. మాదాపూర్ పోలీసులు శ్రీనివాస్ యాదవ్ పై కేసు నమోదు చేశారు. సైబరాబాద్ సీపీ



అవినాష్ మహంతి ఆదేశాల మేరకు గురువారం శ్రీనివాస్ యాదవ్ ను మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.బిఆర్ఎస్ కీలక నేత మాదాపూర్ లో నివాసం ఉండే ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడు. బిఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా ఉన్న శ్రీనివాస్ యాదవ్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ప్రధాన అనుచరుడు, నిత్యం ఎమ్మెల్యే వెంటే ఉంటూ, ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి లో ఏ ప్రాంతానికి వెళ్లినా వెంట ఉంటాడు, శ్రీనివాస్ యాదవ్ మీద గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కావడం, అప్పుట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అతనిపై ఏలాంటి కేసులు నమోదు కాలేదు.

08.03_Thur-Tharanam 1-8.qxd 3/7/2024 7:36 PM Page 6



# గోదారి స్నానాలకు హైండ్ షవర్ల ఏర్పాటు



ఖానాపూర్ మార్చ్ 7(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణంలోని గోదావరి నది తీరంలో మహా శివరాత్రి కివృద్ధులు మహిళల కోసం ఏర్పాటు చేసిన హ్యాండ్ షవర్లను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంపరిశీలించాను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు మహిళలకు ఇబ్బందులు లేకుండా హ్యాండ్ షవర్లను ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు నాయిని సంతోష్ పరిమి సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ మున్సిపాలిటీ అధికారులు వాటర్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారుబి

# విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కారాదు

## డాక్టర్ రాజేందర్ మోటివేటర్




ఖానాపూర్ మార్చ్ 7(తరణం బ్యూరో)విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండి ఉన్నతస్థాయి కి ఎదగాలని ప్రముఖ మోటివేటర్ (ప్రేరక వక్త) డాక్టర్ భోండ్ల రాజేందర్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో 750 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు సమాజంలోని హింస,ఆత్మహత్యలు, అరాచకాలు పిల్లలపై వాటి ప్రభావాలను పడకుండా ఉదరణ ఈస్తు



వివరించారు. తల్లిదండ్రులు చెప్పిన మాట వినకపోవడం ఉపాధ్యాయులు చెప్పే విషయాలపై దృష్టి సరించకా పెట్టకపోవడతో జరిగే అనర్థాలను విద్యార్థులకు అర్థం అయ్యేటట్లు చెప్పారు. చరవాణికి(సెల్ఫోన్ )దూరంగా ఉండాలన్నారు. మోటివేషన్ అనంతరం స్పందిస్తూ విద్యార్థులు కన్నీళ్ల తో తమ తప్పులను చెబుతూ క్షమాపణలు కోరడము విశేషం. పాఠశాలల్లో చదివే విద్యార్థులు చెడు మార్గాల్లోకి వెళ్లకుండా తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పుప్పాల స్వప్న, ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి, బి.నరేందర్, కె.శేఖర్, జె.శ్రీనివాస్, వి.అంజయ్య, కె.శ్రీనివాస్,గొల్లపెల్లి మారుతి, గంగాధర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కడంకు ప్రొఫెసర్ కోదండరాం రాక

## జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు



ఖానాపూర్ మార్చ్ 7(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కడపత్రి తిలక్ రావ్ హైదరాబాద్లో జన సమితి నాయకులు ప్రొఫెసర్ కోదండ రామ్ ను కలిశారు రారన్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు పలు సమస్యల పట్ల చర్చ జరిగింది అన్నారు అయితే ఇందు కోసం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు నిర్మల్ జిల్లాలోని కడం మండల కేంద్రంలో గల రిసార్ట్ సెంటర్లో ఈనెల 15న ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తూ పార్లమెంట్ ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మేధావులు ముఖ్య కార్యకర్తలు ప్రజా సంఘ నాయకులు పాల్గొననున్నారనిచెప్పరు జన సమితి పార్టీ ఇప్పటికే కాంగ్రెస్కు మద్దతిస్తున్నట్లు తెలిసిందేనని అన్నారు కోదండ రామ్ పాల్గొనేఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిలక్ రావు కోరారు

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోరాణించాలి

## జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ మార్చ్ 7(తరణం బ్యూరో) విద్యార్థులు చదువులతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆసీస్ సంఘవాన్ అన్నారుగురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జార ఒడ్ రాష్ట్రం లో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా క్రీడాపోటీల్లో పథకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉన్నత స్థానాల్లో నిలిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల జార ఒడ్ రాజధాని రాంచీలో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీల్లో 7వ ర్యాంకు సాధించిన ఎన్. మాధురిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తమిళనాడులో ఫిబ్రవరి 18 నుండి 21 వరకు జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో పథకాలు సాధించిన జె.నిర్విజ్ఞ, బి.స్వేచ్ఛా రెడ్డి, జె.కావేరి, డి.నిఖిత, ఆర్.స్వాతి లను పథకాలు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 26 నుండి జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో జరగనున్న సబ్ జూనియర్ క్రీడా పోటీల్లో భైంసా మండలం పాంగ్రి గ్రామానికి చెందిన విద్యార్థి రామ్ చరణ్ పాల్గొననున్నారని తెలిపారు. వ్యాయమ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీ.వై.ఎస్.వో నఫే ఖాన్,



వ్యాయమ ఉపాధ్యాయులు సాయి కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ కె. మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలోడబ్బు కొట్టు హరిబాబు ఏపీ రాష్ట్రనికి బీసీ జనరల్ సెక్రెటరీగా నియామకం



శేరిలింగంపల్లి, మార్చి 07 (తరణం ప్రతినిధి):బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా బీ సీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో డబ్బు కొట్టు హరి బాబు యాదవ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్ కె సాయన్న ముదిరాజ్, నరసింహ, పెద్దరాజుల మధు తదితరులు పాల్గొని హరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డి హరిబాబు యాదవ్ మాట్లాడుతూ..నాకు ఆంధ్ర ప్రదేశ్ బీసీ జనరల్ సెక్రెటరీ గా నియమించి నాకు బాధ్యతలు అప్పజెప్పి నందుకుగాను ముఖ్యంగా బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాకు అప్ప చెప్పిన బాధ్యతలు తూచా తప్పకుండా పాటిస్తానని బీసీల ఔన్నత్యం కోసం ఐక్యమత్యం కోసం కృషి చేస్తానని వారి సమస్యలపై పోరాడుతానని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో ఉద్యమంలో పాల్గొంటానని అన్నారు. నన్ను నియమించిన రోజునే విద్యార్థుల సమస్యలపై ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

## ఎంపిపి రవీందర్ గౌడ్

పఠాన్ చేరు, మార్చి 07 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో వై అరుణ రెడ్డి, ఎంపీటీసీలు జానాబాయి, లావణ్య నరేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ మండల, గ్రామాల స్థాయి మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు, కుర్చీ ఆటల పోటీలు నిర్వహించి వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మహిళలకు అన్ని విధాల తమ సహకారం ఉ ంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు గత పదేళ్ల ముందు ప్రజలు ఎలా క్రమశిక్షణతో ఉండే వారో ఇప్పుడు కూడా పిల్లలు తల్లి మాటలే ఎక్కువ వింటారు. మీరే పిల్లలను క్రమశిక్షణతో ఉండేలా చూసుకొని మీలాగే అన్ని రంగాలలో ముందుండేలా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఎందుకంటే ఇప్పుడున్న రోజులలో ఎన్నో రకాల చెడు వార్తలు బయట వింటున్నామని అందుకే పిల్లలు తల్లి మాట ఎక్కువ వింటారు. వారికి మీరే క్రమశిక్షణ నేర్పాలని అన్నారు. అలాగే మన దేశంలో మహిళ రాష్ట్రపతి, మహిళ గవర్నర్, మన ఎంపీడీవో కూడా మహిళల ఉండటం చాలా గర్వకారణమని అన్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ..రేపు మహిళా దినోత్సవం నాడు మహాశివరాత్రి సెలవు ఉండడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ ని అడగగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఐక్యరాజ్యసమితి మహిళలకు ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని వారు సాధించుకున్నవి వారు ప్రోత్సహించుకొనేలా ఉండటానికి మార్చి 8 ని మహిళా దినోత్సవంగా నియమించటం సంతోషమని ఆరోజు అందరితో కలిసి వేడుకలు జరుపుకోవడానికి మహిళలకు మంచి అవకాశం అని, అందరితో కలిసి వేడుకలు అలాగే దేశంలోని మహిళలు 33 శాతం వారికి చదువులలో, ఉద్యోగాలలో రిజర్వేషన్ లో ప్రభుత్వం ఉద్యోగాలలో కల్పిస్తుందని జనాభా



లెక్కల్లో మాత్రం 50 శాతం మహిళలు ఉన్నారని అందరు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఇంకా ముమ్ముందు ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ మహిళలు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి, జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్, ఐకేపీ ఏపీఎం నరేందర్. డాక్టర్ కోమలి, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, ఎర్రవల్లి ప్రవీణ్, ఆశ వర్కర్లు, ఐకెపి సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు శివరాత్రి వేడుకలు.

## వెన్నెల యుపి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో. కన్నుల పండగ శివపార్వతుల వేషధారణ.




కమలాపురం, మార్చి 7(తరణం విలేకరి) మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కమలాపురం పట్టణంలోని వెన్నెల యూపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ.ప్రధానోపాధ్యాయురాలు ఎం .మాధవి కృషితో శివపార్వతుల వేషధారణతో పాఠశాలలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు శివపార్వతుల వేషం వేసి కరెస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ పిల్లలకు శివరాత్రి గురించి శివుని అవతారం గురించి శివుడు చేసినటువంటి మంచి పనుల గురించి దుష్ట సంహారం గురించి విద్యార్థులకు గౌరవించారు. ఓం నమః శివాయ అంటేనే పరమ పాపాలను నశిస్తాయని విద్యార్థులకు వివరించారు. శివపార్వతుల వేషధారణ గురించి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంనుప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్త్రీ భాగస్వామ్యం అభివృద్ధికి సోపానం



రాజంపేట. మార్చి. 7 (తరణం ప్రతినిధి)యుటిఎఫ్, ఐద్వా, సీఐటీయూ, యస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రాజంపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ భాగస్వామ్యం అభివృద్ధికి సోపానం అంశం పై గురువారం సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, యస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సదస్సు లో మాట్లాడిన వక్తలు.మహిళలు వ్యవసాయ రంగం నుంచి అంతరిక్ష రంగం వరకు అనేక రంగాల్లో విశేష కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్త్రీల సమాన భాగస్వామ్యంతో సమాజం అభివృద్ధి పథం లో కొనసాగుతుంది అన్నారు.సరైన అవకాశాలు కల్పిస్తే మహిళలు అద్భుతాలు సృష్టించగల రని , మహిళా హక్కుల కోసం పోరాడాలని,చట్టాల గురించి అవగాహన కలిగి వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు లక్ష్మమ్మ,ఆది లక్ష్మీ,సుమలత,గోవిందమ్మ,.సరిత, హైమావతి,భారతి,రాధ, ఉపాధ్యాయులు రమణయ్య, హమీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు గొడుగులు వితరణ.



మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) వేసవి ని దృష్టిలో ఉంచుకొని వీధి వ్యాపారుకు ఎండ నుండి ఉపశమనం కోసంమదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా గొడుగులు పంపిణి చేయడం జరిగిందని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. గురువారం పట్టణం లోని ప్రధాన మార్గాల్లో పుట్పాత్ మరియు తోపుడు బండ్ల పై వ్యాపారం చేసుకొనే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. వేసవి లో మండు తున్న ఎండల నుండి కొంత వరకైన ఈ పెద్ద సైజ్ గొడుగులు వారికి నీడ ను అందిస్తాయని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. మున్ముందు మరికొంత మందికి ఇలాంటి గొడుగులు అందజేస్తా మన్నారు. లయన్స్ క్లబ్ సామాజిక బాధ్యతగా సేవా కార్య క్రమాలు నిర్వహించడం లో ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు,లయన్స్ ప్రతినిధి సురేష్ లు పాల్గొన్నారు.

08.03_Thur-Tharanam 1-8.qxd 3/7/2024 7:37 PM Page 7



# కార్పెంటర్ల సంక్షేమం కోసం కృషి..

## కార్పెంటర్ల సమస్యలపై చర్చించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య మార్చి 7(తరణం బ్యూరో) కార్పెంటర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని రవి హాల్ సమీపంలో జరిగిన కార్పెంటర్ల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. తమకు కాలనీని ఏర్పాటు చేయించాలని కార్పెంటర్లు శ్రీకాంత్ రెడ్డి ని విన్నవించారు. ఇందుకు స్పందించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రానున్న రోజుల్లో నూతన హౌసింగ్ కాలనీ ని ఏర్పాటు చేసి అందులో ప్రత్యేక బ్లాక్ గా కార్పెంటర్ల కాలనీ ని ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.నియోజక వర్గంలో 20 వేల పక్కా గృహాలు మంజూరు చేశామని, 93 జగనన్న కాలనీలు నిర్మితమవుచున్నాయని, జిల్లా కేంద్రం ఏర్పాటు కావడంతో పట్టణం దిన దినాభివృద్ధి చెందుతోందని, త్వరలో రూ 100 కోట్ల నిధులుతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ పనులు ప్రారంభమవుతాయని, ఇందువల్ల కార్పెంటర్ల కు పని అవకాశాలు పెరుగుతాయన్నారు.గతంలో పట్టణం ఎలా ఉంది, ఇప్పుడు ఎలా అభివృద్ధి చేశామో ప్రతిఒక్కరూ ఆలోచించాలన్నారు. శాంతి,అభివృద్దే తమ విధానాలని, ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,కౌన్సిలర్లు ఆసిఫ్ అలీ ఖాన్, ఫయాజ్ అహమ్మద్,కార్పెంటర్ల సంఘ నాయకులు జిలాన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిట్కో ఇండ్లు పంపిణీ.

## మదనపల్లి వైకాపా ఇంచార్జి నిస్సార్ అహమ్మద్.






మదనపల్లె మార్చి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )మదనపల్లి పట్టణం లోని సొంత ఇల్లు లేని పేద కుటుంబాలను సొంత ఇల్లు ఇవ్వాలనే ఆలోచన తో గత తెలుగు దేశం ప్రభుత్వం మొదలు పెట్టిన టిట్కో ఇండ్లును ప్రస్తుత వైకాపా ప్రభుత్వం పూర్తి చేసి గురువారం లబ్ధిదారులకు టిట్కో ఇండ్లు పంపిణీ చేయడం జరిగింది. మండలం లోని వెంకప్ప కోట నందు జరిగిన టిట్కో గృహ సముదాయల పంపిణీ కి మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, రాష్ట్ర ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం, జడ్పిటిసి ఉదయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ ఆజాం, జింక చలపతి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షమిమ్ అస్లాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆశయం నెరవేరుతున్న వేల లబ్ధిదారులకు పక్క గృహాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం సొంత ఇంటి కలలు నెరవేరస్తామని అపార్ట్మెంట్లు నిర్మాణం చేపట్టి అర్ధాంతరంగా నిలిపివేసిన, లబ్ధిదారులకు ఎలాంటి భారం పడకుండా పూర్తిగా ప్రభుత్వమే నిర్మించి అందజేయడం జరిగిందన్నారు. మనుజా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పేదలకు వెంకప్పకోట్ల టిట్కో గృహ సముదాయాన్ని కేటాయించడం ఈ రోజు వారికి వారి ఫ్లాట్ అందజేయడం జగనన్న చిత్త శుద్ధి కి నిదర్శనం అన్నారు. పార్టీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్ద పీట వేస్తూ వెంకప్ప కోట నందు టిట్కో ఇండ్ల పంపిణీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక వైపు జగనన్న కాలనీ ల్లో పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణం కొనసాగుతుండగా మరో వైపు గత ప్రభుత్వం మొదలు పెట్టి వెళ్లిన ఇండ్లు ను పూర్తి స్థాయి లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి, లబ్ధిదారులకు అందించా మన్నారు. కావున రానున్న ఎన్నికల్లో వైకాపా కు అండగా నిలిచి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి జగనన్న కు కృతజ్ఞతలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు దీపా, ఈశ్వరయ్య, కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మాధవరం-1లో ఉచితవైద్యపరీక్షలు



కడప మార్చి 7 (తరణం విలేకరి)మాధవరం-1 గ్రామంలో జనరల్ వైద్యులు కార్తిక్ అందెల ఆధ్వర్యంలో 126 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు స్థానిక వైద్యులు లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో శాంతి హెల్త్ కేర్ సహకారంతో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాళ్ళ తిమ్మిర్లు, బీపి, షుగర్, గుండె జబ్బులు వంటివి పరీక్షలు నిర్వహించి మ్యాన్ క్లైన్డ్ ఫార్మ ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశామన్నారు. అనంతరం వైద్యులు కార్తిక్ అందెలను మాజీ సర్పంచ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రయాణీకులుకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం...

- మండల కేంద్రమైన రామాపురంలో నిర్మించిన ఆర్ టి సి బస్ షెల్టర్
-రూ 18 లక్షల ఎంపీ మిథున్ రెడ్డి నిధులు
- ఆర్ టి సి బస్ షెల్టర్ ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి






రామాపురం మార్చి 07(తరణం విలేఖరి) : అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని వైఎస్ విగ్రహం దగ్గర ఆర్ టి సి బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులుతో ఆర్ టి సి బస్సు షెల్టర్ ను నిర్మించడానికి ఎంపీ మిథున్ రెడ్డి కృషి చేశారు.ఆర్ టి సి బస్ షెల్టర్ ప్రారంభంలో ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన రామాపురం లో ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ప్రయాణీకులు, ప్రజలు కోరిక మేరకు బస్ షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు.బస్ షెల్టర్ లో మౌలిక వసతులుతో పాటు టాయిలెట్లును కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి,ఆర్ టి సి డి ఎం ధనంజయ, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, వైస్ ఎంపీపి లు రవిశంకర్ రెడ్డి, బాబు,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ లు నాగభూషన్ రెడ్డి,పలవలి వెంకటరెడ్డి, ఎంపీటీసీ రేఖం నారాయణ, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, సత్యాయాదవ్,కె పి ఆర్ కన్ స్ట్రక్షన్ కనపర్తి చెన్నారెడ్డి, ఉప సర్పంచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ చేయూత ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




అన్నమయ్య మార్చి 7( తరణం బ్యూరో)పేద మహిళల కోసం ప్రవేశపెట్టిన వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ నుంచి వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ చేయూత కింద రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మందికి రూ.5,060.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా లోని 80,931మంది అక్కా చెల్లెమ్మలకు రూ.151,75 కోట్లు లబ్ధిని మహిళల ఖాతాలలో జమ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.... వైయస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి 18,750 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ డబ్బును దుర్వినియోగం చేయకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని, ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న ఈ డబ్బుతో మహిళలు కిరాణా షాపు, గేదెలు కొనుగోలు చేసుకుని తద్వారా వచ్చే ఆదాయంతో పిల్లల పోషణ, కుటుంబ పోషణ మెరుగు పరుచుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వైయస్సార్ చేయూత పథకం ద్వారా జిల్లాలోని 80,931 మంది అక్కా చెల్లెమ్మలకు రూ. 151,75,00,000 రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

# రాయచోటి మున్సిపాలిటీ లోమండిపల్లి రాముడు ప్రచారం

## 6, 7 వార్డు గడపగడపలో ముస్లిం మైనారిటీలు మండిపల్లికి అపూర్వ ఆదరణ





అన్నమయ్య మార్చి 7( తరణం బ్యూరో)గురువారం టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 6,7 వ వార్డులలో ఆ వార్డుకు చెందిన నాయకులతో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి పార్లమెంటరీ అభ్యర్థి అసెంబ్లీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ముందుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ముస్లిం మైనార్టీ లు పూలతో ఘనస్వాగతం పలికారు... ఈ కార్యక్రమంలో గాజుల ఖాదర్ భాష , మాజీ కౌన్సిలర్ అతావుల్లా,ఖాదర్ హుస్సేన్,టీచర్ మహబూబ్ బాషా, హోటల్ ఫరూక్,హోటల్ ఫయాజ్, అన్వర్, మహబూబ్,ముత్యార్,అతాఉల్లా,సంషీర్,ఫయాజ్,అల్లాబాకష్, షకీర్ మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బ్రహ్మంగారి సన్నిధిలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు

- 7 వ తేదీ గురువారం నుండి 11 వ తేదీ సోమవారం వరకు







బ్రహ్మంగారి మఠం, మార్చి 07(తరణం విలేఖరి) :జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో 11 వ తేదీ సోమవారం వరకు 5 రోజులపాటు మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు పూర్వపు మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దేవాదాయశాఖ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. దుష్ట నిగ్రహ శిష్టజన పరిపాలనా సమర్థులును భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరచిన శ్రీ వీరధర్మజ సింహాసనాసీనులును, ఆశ్రిత భక్త జనోద్ధార కులగు జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వెలచిన శ్రీ వీరబ్రహ్మ క్షేత్రమున భక్తజన ద్రవ్య సహాయ సహకారములతో ప్రతి సంవత్సరము మహా శివరాత్రి కల్యాణ మహోత్సవములు, నిరంతర అన్నదాన నిత్య నైవేద్యాధి కార్యక్రమములు జరుగుచున్నవి. అలాగే ఈ శోభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ ద్వాదశి 7 వ తేదీ గురువారం నుండి 11 వ తేదీ సోమవారం వరకు జరుగు కార్యక్రమములకు భక్తులెల్లరు విచ్చేసి ఉత్సవములలో పాల్గొని స్వాముల వారిని సేవించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి పాత్రులు కాగలరని మఠం యాజమాన్యం పేర్కొంటున్నారు. దేవదాయ శాఖ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో మఠం, బ్రహ్మంగారి నివాసం, శ్రీ కనుమ పోలేరమ్మ దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించారు. మఠం పుణ్యక్షేత్రం నందు ప్రారంభం కానున్న మహా శివ రాత్రి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా 7 వ తేదీ గురువారం ఉదయం ఐదు గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, 8 గంటలకు అభిషేకం, సహస్రనామార్చన, మధ్యాహ్నం 12 గంటలకు మఠాధిపతుల మూల పురుషుల ఆరాధన ద్వారా పూజ, సాయంత్రం 4 గంటలకు పురాణ కాలక్షేపం, రాత్రి 8 గంటలకు కలశోత్సవం, 9 గంటలకు యాగశాల ప్రవేశం, 10 గంటలకు శేషవాహనోత్సవం, 8 వ తేదీ శుక్రవారం మహా శివరాత్రి పర్వదినమున ఉదయం సుప్రభాతం, నామ సంకీర్తనం, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, బలిహరణం, మధ్యాహ్నం 12 గంటలకు దీక్ష బంధనాలంకారోత్సవం, 4 గంటలకు గుడి ఉత్సవం, రాత్రి 8 గంటలకు శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల కల్యాణోత్సవము, రాత్రి 11 గంటలకు నరనంది ఉత్సవము, 12 గంటలకు లింగోద్భవ కాలమున ఏకాదశ రుద్రాభిషేకం (జాగరణ). 9 వ తేదీ శనివారం సుప్రభాతంతో ప్రారంభమై 10 గంటలకు మోహిని అలంకారోత్సవం, రాత్రి 8 గంటలకు హరికథ కాలక్షేపం, 9 గంటలకు నంది ఉత్సవము నిర్వహించడం జరుగుతుందని మఠం యాజమాన్యం తెలిపారు. 10 వ తేదీ ఆదివారం ఉదయం సుప్రభాతంతో ప్రారంభమైన ఉత్సవాలు 10 గంటలకు బలిహరణ, గజోత్సవం. మధ్యాహ్నం 12 గంటలకు మహా ప్రసాద వినియోగం, రాత్రి 9 గంటలకు పుష్ప రథోత్సవం మఠం మాడ వీధుల గుండా వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 11 వ తేదీ సోమవారం (పూర్ణాహుతి). ఉదయం 10 గంటలకు వసంతోత్సవము, రాత్రి 8 గంటలకు బలిహరణతో పాటు, ధ్వజ పటోద్వాసనం లాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 5 రోజులు పాటు నిర్వహించనున్న మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా బద్వేలు, మైదుకూరు ఆర్టీసీ డిపోల నుండి దూరప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాల్లో పూర్వపు మఠాధిపతుల కుమారులు పాల్గొననున్నారు. భక్తుల సౌకర్యం మఠం మాడ వీధుల్లో చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, స్వామి దర్శనానికి వెళ్లడానికి క్యూలైన్లను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




కడప, మార్చి 7 (తరణం ప్రతినిధి )2024 మార్చి 7 వ తేదీన డిస్ట్రిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప న్యూ కలెక్టరేట్ సభ భవన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1975 లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవము ను గుర్తించినది మరియు 1996 నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని అన్నరు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యము మహిళల హక్కులు మరియు లింగ సమానత్వం గురించి అవగాహన పెంచడం, వివిధ రంగాలలో మహిళల యొక్క విజయాలు, మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు, సమాజంలో మహిళల పట్ల వివక్షత, లింగ నిష్పత్తిపై అవగాహన, కుటుంబంలో మహిళ పాత్ర, వివాహ వయస్సు మొదలగు విషయాలను వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 థీమ్: మహిళల్లో పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి', వరకట్న నిషేధ చట్టం, 1961. మహిళల అసభ్య ప్రాతినిధ్యం (నిషేధం) చట్టం, 1986. మహిళల అసభ్య ప్రాతినిధ్యం (నిషేధం) చట్టం, 1986. కమీషన్ ఆఫ్ సతి (నివారణ) చట్టం, 1987."లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 (పోష్ చట్టం 2013)., 354, 354%ఖ, 354ం%, "లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 (పోష్ చట్టం 2013), సెక్షన్ 125, సీనియర్ సిటిజన్ యాక్ట్ మొదలగునవి వివరించారు. కార్యక్రమం అనంతరం వివిధ శాఖల మహిళలను శాలువాలతో, మెమంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉమెన్ కమిషన్ పి.లక్ష్మి దేవి, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి, రీజనల్ జాయింట్ డైరెక్టర్, వివిధ శాఖల మహిళా అధికారులు, మహిళ డాక్టర్స్, మహిళా ఎన్జీవోలు, అంగన్వాడీ వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమానికి యోగి వేమన విద్యార్థులు సహాయం




కడప మార్చి 07 ( తరణం బ్యూరో)యోగి వేమన విశ్వవిద్యాలయం లోని వాణిజ్య శాఖ వారు విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు మానవతా విలువలను కూడా అలవాటు చేస్తున్నారు.గత పది సంవత్సరాలుగా వారు విద్యార్థులను మానవతా విలువల వైపు ప్రోత్సహిస్తూ, ఒక సహాయ నిధిని ఏర్పాటు చేసారు, ప్రతి వారం విద్యార్థులు , అధ్యాపకులు తమ వంతుగా ఈ సహాయ నిధికి కొంత మొత్తాన్ని జమ చేయడం ఈ నిధ నుండి కడప పరిధిలోని వివిధ సామాజిక , సహాయక ఆశ్రమాలకు కొంత మొత్తాన్ని వినియోగించి అభాగ్యులైన వారికి తమ వంతు సహాయర్థాన్ని అందిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం నాడు వాణిజ్య శాఖ వారు కడపలోని బృందా వృద్ధాశ్రమానికి వీక్షించి అక్కడ ఉన్న వయోవృద్ధులతో ప్రేమగా మాట్లాడుతూ వారి ఆరోగ్య విషయాలను ఇతర యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ మీకు ఎలాంటి సహాయం కావలసి వచ్చినా మేమున్నామంటూ విశ్వవిద్యాలయం తరపున వాణిజ్య శాఖ వారు హామీ ఇచ్చారు.విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలకి విద్యాబుద్ధులతో పాటు చక్కని అలవాట్లు నేర్పుతున్నారు ఇందుకు యోగి వేమన విశ్వవిద్యాలయానికి మేము ఎంతో రుణపడి ఉంటామని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , ప్రధానాచార్యులు రఘునాథ రెడ్డి , వాణిజ్య శాఖ విభాగాధిపతి విజయ భారతి , ఆచార్య చంద్రమతి శంకర్ , సహాయక ఆచార్యులు హరినాథ్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ వృధాను అరికట్టాలి

## బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం కూడదు

## విద్యుత్ శాఖ ఎస్.ఈ రమణ

రాజంపేట. మార్చ్. 7 (తరణం ప్రతినిధి)యూనిట్ రూ 8.60 పైసలుతో కొనుగోలు చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నామని, కావున పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకొని విద్యుత్ వృధాను అరికట్టి బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారి సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ మండల క్షేత్రస్థాయి అధికారులకు తెలియజేశారు. గురువారం రాజంపేట విద్యుత్ డివిజన్ పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు మండల క్షేత్రస్థాయి అధికారులతో రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్తు కార్యాలయంలో ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ రమణ మాట్లాడుతూ పనులు పూర్తయిన వెంటనే వర్క్ ఆర్డర్లు పూర్తి చేయాలని లేని పక్షంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. వర్క్ ఆర్డర్లు నిర్ణిత సమయంలో క్లోజ్ చేయకపోతే సంబంధిత అధికారి వ్యక్తిగత ఖాతా నుండి వర్క్ ఆర్డర్ల పైకాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే వారిపై చట్టపరంగా ఆస్తుల దుర్వినియోగం కింద క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ బకాయిలు అత్యధికంగా పేరుకుపోయి ఉన్నాయని వాటి వసూలు పై దృష్టి సారించి త్వరితగతిన వసూళ్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు కొత్త వ్యవసాయ సర్వీసుల విడుదల మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజంపేట డివిజన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ వైఫల్యాలు అధికంగా ఉన్నాయని, వీటిని తగ్గించుటకు అవసరమైన



చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసుకొని మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పొలాలకు విద్యుత్తు కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని తద్వారా అంతరాయాలు ఏర్పడడమే కాకుండా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలను చైతన్యవంతులను చేసి విద్యుత్ కంచెలను నిర్మూలించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైన్యంలా పని చేస్తేనే ఫలితాలు ఉంటాయని, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, జేఈలు, అకౌంటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మహిళలకి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం.




అన్నమయ్య మార్చి 7( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రం స్కిల్ డెవప్మెంట్ టైలరింగ్ సెంటర్ నందు ట్రైనర్ గా పని చేస్తున్న మౌనిక అనే మహిళ ను జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆఫీస్ నందు ఎర్పాటుచేసిన.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి శశికళ డీఎస్పీ జిల్లా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి మెమెంటో అందించారు.ఈ సందర్భంగా శిశు సంక్షేమ అధికారి శశికళ గారు మాట్లాడుతూ మౌనిక అనేక మంది మహిళల కి టైలరింగ్ నందు శిక్షణ ఇస్తు మహిళల జీవనో పాదికి కృషి చేస్తూ జిల్లాలో ఆదర్శం గా నిలుస్తున్న మౌనిక నీ ఆదర్శం తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు పోయి వారు ఆర్థికం ఎదుగుతూ మహిళ లు అన్ని రంగాలలో విజయం సాధించాలని తెలియ చేసారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## - జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి




కడప మార్చి 07(తరణం విలేకరి)మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మేము ఏమి చేయలేము మా మావల్ల కాదు మాకు శక్తి లేదు అని భ్రమపడకుండ అన్ని పనుల్లోనూ ముందుండాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కే మణికంఠ అన్నారు, కడప స్థానిక మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర , జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో నారిశక్తి ఫిట్నెస్, నారిశక్తి వాలీబాల్, నారిశక్తి కోకో టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్ జ్యోతి మాట్లాడుతూ మేము ఆడలేమని అనుకోకుండా అన్ని టోర్నమెంట్స్ లోను ప్రతిభ చూపించిన విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో స్త్రీ కీలకపాత్ర పోషిస్తుందని, మన ప్రపంచంలో ఉత్తీర్ణస్థాయికి ఎదిగి విజయాన్ని సాధించిన ప్రతి ఒక్కరి విజయం వెనకాల వెన్నుముక అయి స్త్రీ ఉంటుందని చెప్పారు, ప్రతి ఒక్కరి జీవితంలో స్త్రీ మొదటి గురువు అని స్త్రీ ఒక గురువుగా,వంట మనిషిగా, ఉద్యోగినిగా, పని మనిషిగా, డాక్టర్ గా ఒక రంగం అని కాకుండా అన్ని రంగాల్లోనూ తమ శైలిలో స్త్రీలు ముందుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై.కే వాలంటీర్స్, కాలేజ్ సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ మరియు జే.బీ.వీ.ఎస్. సంస్థ సభ్యులైన జయప్రకాష్, విజయ్, వరప్రసాద్, సాయి మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# "వైఎస్ఆర్ చేయూత" తో.. మహిళల జీవితాల్లో వెలుగులు !

## -జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్

## -అనకాపల్లి జిల్లా కాశింకోట బహిరంగ సభ నుండి వరుసగా 4వ ఏడాది

## 'వైఎస్సార్ చేయూత' లబ్ది మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి

## -జిల్లా వ్యాప్తంగా.. 91,767 మంది లబ్దిదారులకు రూ.172.06 కోట్లు మంజూరు

కడప, మార్చి07 ( తరణం బ్యూరో)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ చేయూత" పథకం.. జిల్లాలోని వేలాది మంది మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా కాశింకోట బహిరంగ సభ నుండి వరుసగా 4వ ఏడాది "వైఎస్ఆర్ చేయూత" సాయం మొత్తాన్ని.. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలునుండి జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ తోపాటు.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, ఎస్సి, బీసీ కార్పోరేషన్ల ఈడీలు డా|| వెంకట సుబ్బయ్య, జయసింహ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం.. 4వ విడతలో "వైఎస్ఆర్ చేయూత" పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 91,767 మంది లబ్దిదారులకు మంజూరయిన రూ.172,06,31,250 ల మెగా చెక్కును ముఖ్య అతిధులతో.. కలిసి జేసీ గణేష్ కుమార్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా.. 45 - 60 ఏళ్ల మధ్య వయస్సున్న 91,767 మంది మహిళలకు "వైఎస్సార్ చేయూత" పథకం ద్వారా వరుసగా 4వ ఏడాది లబ్ది చేకూరిందన్నారు. అందులో ఎస్సీలు 24,141 మంది, ఎస్టీలు 2,387 మంది, బీసీలు 62,312 మంది, మైనార్టీలు 2,811 మంది, క్రిస్టియన్ ఫైనాన్సియల్ 116 మహిళలు ఉన్నారన్నారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ.18,750ల చొప్పున మొత్తం రూ.172,06,31,250 ల ఆర్థిక సాయం మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. వారు ఏ రంగంలో వ్యాపారాన్ని రాణించాలనుకుంటున్నారో.. నిర్ణయించుకుని ముందుకుసాగేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.అర్హత ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని... ఏ ఇతర కారణాల చేతనయినా "వైఎస్ఆర్ చేయూత" పథకం ద్వారా అర్హతలు ఉండీ.. లబ్ది పొందలేకపోయిన వారు స్థానిక సచివాలయాల్లో వాలంటీర్ల ద్వారా దరఖాస్తులను సమర్పించచ్చున్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలను మహిళలు అందిపుచ్చుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా, జిల్లా ఎస్సి, బీసీ సంక్షేమ శాఖలు, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ అధికారులు, సెర్ప్ ఉద్యోగులు, సంబందిత సంక్షేమ శాఖాధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రసారమయ్యే ప్రతి పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ కు సర్టిఫికెట్ తప్పనిసరి...

## సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు

## నూడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి..

నెల్లూరు మార్చి 7(తరణం బ్యూరో )ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే ప్రతి పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ధ్రువీకరించిన తరువాతే ప్రసారం చెయ్యాలని ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి బాపిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశం హాలో మీడియా బ్యూరో చీఫ్ లకు, అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లకు, సోషల్ మీడియా ప్రతినిధులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో బాపిరెడ్డి మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికలలో మీడియా ప్రజలకు సరైన సమాచారాన్ని అందించాలన్నారు. ఓటర్లను చైతన్యపరచుటలో మీడియా కీలకపాత్ర వహించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని సమాచార శాఖ ద్వారా మీడియా కు తెలియజేస్తామన్నారు. టీవీ, కేబుల్ చానల్స్,బల్క్ఎస్ ఎం ఎస్ లు, వాయిస్ మెసేజ్ లు, ఈ పేపర్లు,ఇంటర్ నెట్ అండ్ సోషల్ మీడియా, ఎఫ్ ఎం రేడియో తదితరమైనవి అన్ని ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయి కనుక వాటిలో ప్రసారం చేసే ముందే అనుమతిపొందాలన్నారు.అనుమతి తీసు కాకుండా ప్రసారం చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీడియాలో పెయిడ్ న్యూస్ ప్రచురితమైన , ప్రసారమైన దానిని పరిశీలించి పెయిడ్ న్యూస్ అయినట్లయితే ఆ మీడియా రేట్ కార్డ్ ప్రకారము లెక్కించి అభ్యర్థి వ్యయం ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.



కులం, మతం, జాతి, శత్రుత్వాన్ని పెంచే వార్తలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవి, హింసను ప్రేరేపించేవి, దేశ సమగ్రత,సమైక్యత, సార్వభౌమాధికారాన్ని ప్రభావితం చేసే వార్తలను ప్రచురించడం, ప్రసారం చేయటం గాని చేయరాదని సూచించారు. ఈ వర్క్ షాప్ లో,యమ్ సి యమ్ సి పెయిడ్ ఆర్టికల్స్ గురించి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే సదారావు, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పై జడ్పి సీఈవో కన్నమ నాయుడు, డిప్యూటీ సీఈవో చిరంజీవి, యాప్ ల గురించి ఎన్ ఐ సి డి ఐ ఓ సురేష్ కుమార్ మీడియా వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.